# ఋణ పాశుపత రుద్రాభిషేక పూజ

## 1. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.

## 2. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

## 3. ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

## 4. ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి. కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి. ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి. చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

### 5. సంకల్పము

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర అనుగ్రహేన, సకల ఋణ బాధా నివృత్తి ద్వారా, మనోశాంతి సహిత సర్వతోముఖ అభివృద్ధి సిద్ధ్యర్థం, ఋణ పాశుపత సంపుటీకృత రుద్ర నమక చమక సహిత రుద్రాభిషేక పూజాం కరిష్యే.

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

## షోడశోపచారములు

### 1. ధ్యానము

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము మీద అక్షతలు ఉంచవలెను.

### 2. ఆవాహనము

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన అక్షతలు ఉంచవలెను.

### 3. ఆసనము

కుడి చేతిలోనికి తెల్ల పుష్పములు తీసుకుని,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము దిగువ భాగంలో సమర్పించవలెను.

### 4. పాద్యము

ఈశ్వరుని పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

### 5. అర్ఘ్యము

ఈశ్వరుని హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

### 6. ఆచమనము

ఈశ్వరునికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

## 7. స్నానము

ఈశ్వరునికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, స్నానం చేయించవలెను.

తరువాత సంపుటీకృత రుద్ర పాశుపతం చదువుతూ, చెఱకు రసంతో అభిషేకాన్ని కొనసాగించాలి.

### ఋణ పాశుపతం

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః
నమస్తే రుద్ర మన్యవ ఉతోత ఇషవే నమః ।
నమస్తే అస్తు ధన్వనే బాహుభ్యాముత తే నమః ॥
యా త ఇషుః శివతమా శివం బభూవ తే ధనుః ।
శివా శరవ్యా యా తవ తయా నో రుద్ర మృడయ ।
యా తే రుద్ర శివా తనూరఘోరాఽపాపకాశినీ ।
తయా నస్తనువా శంతమయా గిరిశంతాభిచాకశీహి ॥
యామిషుం గిరిశంత హస్తే బిభర్ష్యస్తవే ।
శివాం గిరిత్ర తాం కురు మా హిగ్ంసీః పురుషం జగత్॥
శివేన వచసా త్వా గిరిశాచ్ఛా వదామసి ।
యథా నః సర్వమిజ్జగదయక్ష్మగ్ం సుమనా అసత్ ॥
అధ్యవోచదధివక్తా ప్రథమో దైవ్యో భిషక్ ।
అహీగ్ంశ్చ సర్వాంజంభయన్-థ్సర్వాశ్చ యాతుధాన్యః ॥
అసౌ యస్తామ్రో అరుణ ఉత బభ్రుస్సుమంగలః ।
యే చేమాగ్ం రుద్రా అభితో దిక్షు శ్రితాః సహస్రశోఽవైషాగ్ం హేడ ఈమహే ॥
అసౌ యోఽవసర్పతి నీలగ్రీవో విలోహితః ।
ఉతైనం గోపా అదృశన్నదృశన్నుదహార్యః ।
ఉతైనం-విఁశ్వా భూతాని స దృష్టో మృడయాతి నః ॥
నమో అస్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయ మీఢుషే ।
అథో యే అస్య సత్వానోఽహం తేభ్యోఽకరన్నమః ॥
ప్రముంచ ధన్వనస్త్వముభయోరార్త్ని యోర్జ్యామ్ ।
యాశ్చ తే హస్త ఇషవః పరా తా భగవో వప ॥
అవతత్య ధనుస్త్వగ్ం సహస్రాక్ష శతేషుధే ।
నిశీర్య శల్యానాం ముఖా శివో నః సుమనా భవ ॥

విజ్యం ధనుః కపర్దినో విశల్యో బాణవాగ్ం ఉత ।
అనేశన్నస్యేషవ ఆభురస్య నిషంగథిః ॥
యా తే హేతిర్మీడుష్టమ హస్తే బభూవ తే ధనుః ।
తయాఽస్మాన్, విశ్వతస్త్వమయక్ష్మయా పరిబ్భుజ ॥
నమస్తే అస్త్వాయుధాయానాతతాయ ధృష్ణవే ।
ఉభాభ్యాముత తే నమో బాహుభ్యాం తవ ధన్వనే ॥
పరి తే ధన్వనో హేతిరస్మాన్ వృణక్తు విశ్వతః ।
అథో య ఇషుధిస్తవారే అస్మన్నిధేహి తమ్ ॥ 1 ॥
శంభవే నమః । నమస్తే అస్తు భగవన్-విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాగ్నికాలాయ కాలాగ్నిరుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ [శంకరాయ] శ్రీమన్-మహాదేవాయ నమః ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమో హిరణ్య బాహవే సేనాన్యే దిశాం చ పతయే నమో
నమో వృక్షేభ్యో హరికేశేభ్యః పశూనాం పతయే నమో
నమః సస్పింజరాయ త్విషీమతే పథీనాం పతయే నమో
నమో బభ్లుశాయ వివ్యాధినేఽన్నానాం పతయే నమో
నమో హరికేశాయోపవీతినే పుష్టానాం పతయే నమో
నమో భవస్య హేత్యై జగతాం పతయే నమో
నమో రుద్రాయాతతావినే క్షేత్రాణాం పతయే నమో
నమస్సూతాయాహంత్యాయ వనానాం పతయే నమో
నమో రోహితాయ స్థపతయే వృక్షాణాం పతయే నమో
నమో మంత్రిణే వాణిజాయ కక్షాణాం పతయే నమో
నమో భువంతయే వారివస్కృతా-యౌషధీనాం పతయే నమో
నమ ఉచ్చైర్ఘోషాయాక్రందయతే పత్తీనాం పతయే నమో
నమః కృత్స్నవీతాయ ధావతే సత్త్వనాం పతయే నమః ॥ 2 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

నమః సహమానాయ నివ్యాధిన ఆవ్యాధినీనాం పతయే నమో
నమః కకుభాయ నిషంగిణే స్తేనానాం పతయే నమో
నమో నిషంగిణ ఇషుధిమతే తస్కరాణాం పతయే నమో
నమో వంచతే పరివంచతే స్తాయూనాం పతయే నమో
నమో నిచేరవే పరిచరాయారణ్యానాం పతయే నమో
నమః సృకావిభ్యో జిఘాగ్ంసద్భ్యో ముష్ణతాం పతయే నమో
నమోఽసిమద్భ్యో నక్తంచరద్భ్యః ప్రకృంతానాం పతయే నమో
నమ ఉష్ణీషిణే గిరిచరాయ కులుంచానాం పతయే నమో
నమ ఇషుమద్భ్యో ధన్వావిభ్యశ్చ వో నమో
నమ ఆతన్-వానేభ్యః ప్రతిదధానేభ్యశ్చ వో నమో
నమ ఆయచ్ఛద్భ్యో విసృజద్భ్యశ్చ వో నమో
నమోఽస్సద్భ్యో విద్యద్భ్యశ్చ వో నమో
నమ ఆసీనేభ్యః శయానేభ్యశ్చ వో నమో
నమః స్వపద్భ్యో జాగ్రద్భ్యశ్చ వో నమో
నమస్తిష్ఠద్భ్యో ధావద్భ్యశ్చ వో నమో
నమః సభాభ్యః సభాపతిభ్యశ్చ వో నమో
నమో అశ్వేభ్యోఽశ్వపతిభ్యశ్చ వో నమః ॥ 3 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమ ఆవ్యాధినీభ్యో వివిధ్యంతీభ్యశ్చ వో నమో
నమ ఉగణాభ్యస్తృగ్ం-హతీభ్యశ్చ వో నమో
నమో గృత్సేభ్యో గృత్సపతిభ్యశ్చ వో నమో
నమో వ్రాతేభ్యో వ్రాతపతిభ్యశ్చ వో నమో
నమో గణేభ్యో గణపతిభ్యశ్చ వో నమో
నమో విరూపేభ్యో విశ్వరూపేభ్యశ్చ వో నమో
నమో మహద్భ్యః, క్షుల్లకేభ్యశ్చ వో నమో
నమో రథిభ్యోఽరథేభ్యశ్చ వో నమో
నమో రథేభ్యో రథపతిభ్యశ్చ వో నమో
నమః సేనాభ్యః సేనానిభ్యశ్చ వో నమో
నమః, క్షత్తృభ్యః సంగ్రహీతృభ్యశ్చ వో నమో

నమస్తక్షభ్యో రథకారేభ్యశ్చ వో నమో
నమః కులాలేభ్యః కర్మారేభ్యశ్చ వో నమో
నమః పుంజిష్టేభ్యో నిషాదేభ్యశ్చ వో నమో
నమ ఇషుకృద్భ్యో ధన్వకృద్భ్యశ్చ వో నమో
నమో మృగయుభ్యః శ్వనిభ్యశ్చ వో నమో
నమ-శ్శ్వభ్య-శ్శ్వపతిభ్యశ్చ వో నమః ॥ 4 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమో భవాయ చ రుద్రాయ చ
నమః శర్వాయ చ పశుపతయే చ
నమో నీలగ్రీవాయ చ శితికంఠాయ చ
నమః కపర్దినే చ వ్యుప్తకేశాయ చ
నమః సహస్రాక్షాయ చ శతధన్వనే చ
నమో గిరిశాయ చ శిపివిష్టాయ చ
నమో మీఢుష్టమాయ చేషుమతే చ
నమో హ్రస్వాయ చ వామనాయ చ
నమో బృహతే చ వర్షీయసే చ
నమో వృద్ధాయ చ సంవృ◌ँధ్వనే చ
నమో అగ్రియాయ చ ప్రథమాయ చ
నమ ఆశవే చాజిరాయ చ
నమః శీఘ్రియాయ చ శీభ్యాయ చ
నమ ఊర్మ్యాయ చావస్వన్యాయ చ
నమః స్రోతస్యాయ చ ద్వీప్యాయ చ ॥ 5 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ న్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమో జ్యేష్ఠాయ చ కనిష్ఠాయ చ

నమః పూర్వజాయ చాపరజాయ చ
నమో మధ్యమాయ చాపగల్భాయ చ
నమో జఘన్యాయ చ బుధ్నియాయ చ
నమః సోభ్యాయ చ ప్రతిసర్యాయ చ
నమో యామ్యాయ చ క్షేమ్యాయ చ
నమ ఉర్వర్యాయ చ ఖల్యాయ చ
నమః శ్లోక్యాయ చాఽవసాన్యాయ చ
నమో వన్యాయ చ కక్ష్యాయ చ
నమః శ్రవాయ చ ప్రతిశ్రవాయ చ
నమ ఆశుషేణాయ చాశురథాయ చ
నమః శూరాయ చావభిందతే చ
నమో వర్మిణే చ వరూధినే చ
నమో బిల్మినే చ కవచినే చ
నమః శ్రుతాయ చ శ్రుతసేనాయ చ ॥ 6 ॥
అన్నృణా అస్మిన్ అన్నృణాః పరస్మిగ్గ్ న్నృతీయే లోకే అన్నృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అన్నృణా ఆక్షీయేమః

అన్నృణా అస్మిన్ అన్నృణాః పరస్మిగ్గ్ న్నృతీయే లోకే అన్నృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అన్నృణా ఆక్షీయేమః
నమో దుందుభ్యాయ చాహనన్యాయ చ
నమో ధృష్ణవే చ ప్రమృశాయ చ
నమో దూతాయ చ ప్రహితాయ చ
నమో నిషంగిణే చేషుధిమతే చ
నమస్తీక్ష్ణేషవే చాయుధినే చ
నమః స్వాయుధాయ చ సుధన్వనే చ
నమః స్రుత్యాయ చ పథ్యాయ చ
నమః కాట్యాయ చ నీప్యాయ చ
నమః సూద్యాయ చ సరస్యాయ చ
నమో నాద్యాయ చ వైశంతాయ చ
నమః కూప్యాయ చావట్యాయ చ
నమో వర్ష్యాయ చావర్ష్యాయ చ
నమో మేఘ్యాయ చ విద్యుత్యాయ చ

నమ ఈధ్రియాయ చాతప్యాయ చ
నమో వాత్యాయ చ రేష్మియాయ చ
నమో వాస్తవ్యాయ చ వాస్తుపాయ చ ॥ 7 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమః సోమాయ చ రుద్రాయ చ
నమస్తామ్రాయ చారుణాయ చ
నమః శంగాయ చ పశుపతయే చ
నమ ఉగ్రాయ చ భీమాయ చ
నమో అగ్రేవధాయ చ దూరేవధాయ చ
నమో హంత్రే చ హనీయసే చ
నమో వృక్షేభ్యో హరికేశేభ్యో
నమస్తారాయ
నమశ్శంభవే చ మయోభవే చ
నమః శంకరాయ చ మయస్కరాయ చ
నమః శివాయ చ శివతరాయ చ
నమస్తీర్థ్యాయ చ కూల్యాయ చ
నమః పార్యాయ చావార్యాయ చ
నమః ప్రతరణాయ చోత్తరణాయ చ
నమ ఆతార్యాయ చాలాద్యాయ చ
నమః శష్ప్యాయ చ ఫేన్యాయ చ
నమః సికత్యాయ చ ప్రవాహ్యాయ చ ॥ 8 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్ృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః
నమ ఇరిణ్యాయ చ ప్రపథ్యాయ చ
నమః కిగ్ంశిలాయ చ క్షయణాయ చ

నమః కపర్దినే చ పులస్తయే చ
నమో గోష్ఠ్యాయ చ గృహ్యాయ చ
నమస్తల్ప్యాయ చ గేహ్యాయ చ
నమః కాట్యాయ చ గహ్వరేష్ఠాయ చ
నమో హ్రదయ్యాయ చ నివేష్ప్యాయ చ
నమః పాగ్ం సవ్యాయ చ రజస్యాయ చ
నమః శుష్క్యాయ చ హరిత్యాయ చ
నమో లోప్యాయ చోలప్యాయ చ
నమ ఊర్వ్యాయ చ సూర్మ్యాయ చ
నమః పర్ణ్యాయ చ పర్ణశద్యాయ చ
నమోఽపగురమాణాయ చాభిఘ్నతే చ
నమ ఆఖ్ఖిదతే చ ప్రఖ్ఖిదతే చ
నమో వః కిరికేభ్యో దేవానాగ్ం హృదయేభ్యో
నమో విక్షీణకేభ్యో నమో విచిన్వత్కేభ్యో
నమ ఆనిర్ హతేభ్యో నమ ఆమీవత్కేభ్యః ॥ 9 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ స్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ స్తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః
ద్రాపే అంధసస్పతే దరిద్రన్నీలలోహిత ।
ఏషాం పురుషాణామేషాం పశూనాం మా భేర్మాఽరో మో ఏషాం కించనామమత్ ।
యా తే రుద్ర శివా తనూః శివా విశ్వాహభేషజీ ।
శివా రుద్రస్య భేషజీ తయా నో మృడ జీవసే ॥
ఇమాగ్ం రుద్రాయ తవసే కపర్దినే క్షయద్వీరాయ ప్రభరామహే మతిమ్ ।
యథా నశ్శమసద్ద్విపదే చతుష్పదే విశ్వం పుష్టం గ్రామే అస్మిన్ననాతురమ్ ।
మృడా నో రుద్రోత నో మయస్కృధి క్షయద్వీరాయ నమసా విధేమ తే ।
యచ్ఛం చ యోశ్చ మనురాయజే పితా తదశ్యామ తవ రుద్ర ప్రణీతౌ ।
మా నో మహాంతముత మా నో అర్భకం మా న ఉక్షంతముత మా న ఉక్షితమ్ ।
మా నోఽవధీః పితరం మోత మాతరం ప్రియా మా నస్తనువో రుద్ర రీరిషః ।
మా నస్తోకే తనయే మా న ఆయుషి మా నో గోషు మా నో అశ్వేషు రీరిషః ।
వీరాన్మా నో రుద్ర భామితోఽవధీర్హవిష్మంతో నమసా విధేమ తే ।

ఆరాత్తే గోఘ్న ఉత పూరుషఘ్నే క్షయద్వీరాయ సుమ్నమస్మే తే అస్తు ।
రక్షా చ నో అధి చ దేవ బ్రూహ్యథా చ నః శర్మ యచ్ఛ ద్విబర్హాః ।
స్తుహి శ్రుతం గర్తసదం-యువానం మృగన్న భీమముపహంతుముగ్రమ్ ।
మృడా జరిత్రే రుద్ర స్తవానో అన్యంతే అస్మన్నివపంతు సేనాః ।
పరిణో రుద్రస్య హేతిర్వృణక్తు పరి త్వేషస్య దుర్మతి రఘాయోః ।
అవ స్థిరా మఘవద్భ్య-స్తనుష్వ మీఢ్వస్తోకాయ తనయాయ మృడయ ।
మీఢుష్టమ శివతమ శివో నః సుమనా భవ ।
పరమే వృక్ష ఆయుధన్నిధాయ కృత్తిం-వసాన ఆచర పినాకం బిభ్రదాగహి ।
వికిరిద విలోహిత నమస్తే అస్తు భగవః ।
యాస్తే సహస్రగ్ం హేతయోన్యమస్మన్నివపంతు తాః ।
సహస్రాణి సహస్రధా బాహువోస్తవ హేతయః ।
తాసామీశానో భగవః పరాచీనా ముఖా కృధి ॥ 10 ॥
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః
సహస్రాణి సహస్రశో యే రుద్రా అధి భూమ్యామ్ ।
తేషాగ్ం సహస్రయోజనేఽవధన్వాని తన్మసి ।
అస్మిన్మహత్యర్ణవేంఽతరిక్షే భవా అధి ।
నీలగ్రీవాః శితికంఠాః శర్వా అధః, క్షమాచరాః ।
నీలగ్రీవాః శితికంఠా దివగ్ం రుద్రా ఉపశ్రితాః ।
యే వృక్షేషు సస్పింజరా నీలగ్రీవా విలోహితాః ।
యే భూతానామధిపతయో విశిఖాసః కపర్దినః ।
యే అన్నేషు వివిధ్యంతి పాత్రేషు పిబతో జనాన్ ।
యే పథాం పథిరక్షయ ఐలబృదా యవ్యుధః ।
యే తీర్థాని ప్రచరంతి సృకావంతో నిషంగిణః ।
య ఏతావంతశ్చ భూయాగ్ంసశ్చ దిశో రుద్రా వితస్థిరే ।
తేషాగ్ం సహస్రయోజనేఽవధన్వాని తన్మసి ।
నమో రుద్రేభ్యో యే పృథివ్యాం-యేఽంతరిక్షే యే దివి యేషామన్నం-వాతో వర్షమిషవస్తేభ్యో దశ ప్రాచీర్దశ దక్షిణా దశ
ప్రతీచీ-ర్దశో-దీచీ-ర్దశోర్ధ్వాస్తేభ్యో నమస్తే నో మృడయంతు తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం-వో జంభే దధామి ॥ 11 ॥

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్ం తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్ం తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః
త్ర్యంబకం-యజామహే సుగంధిం పుష్టివర్ధనమ్ ।
ఉర్వారుకమివ బంధనాన్మృత్యోర్ముక్షీయ మాఽమృతాత్ ।
యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యో రుద్రో విశ్వా భువనా వివేశ తస్మై రుద్రాయ నమో అస్తు ।
తము ష్టుహి యః స్విషుస్సుధన్వా యో విశ్వస్య క్షయతి భేషజస్య ।
యక్ష్వామహే సౌమనసాయ రుద్రం నమోభిర్దేవమసురం దువస్య ।
అయం మే హస్తో భగవానయం మే భగవత్తరః ।
అయం మే విశ్వభేషజోఽయగ్ం శివాభిమర్శనః ।
యే తే సహస్రమయుతం పాశా మృత్యో మర్త్యాయ హంతవే ।
తాన్ యజ్ఞస్య మాయయా సర్వానవ యజామహే ।
మృత్యవే స్వాహా మృత్యవే స్వాహా ।
ఓం నమో భగవతే రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి ॥
ప్రాణానాం గ్రంథిరసి రుద్రో మా విశాంతకః ।
తేనాన్నేనాప్యాయస్వ ॥
నమో రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి ॥ మమ మృత్యుర్నశ్యతు ఆయుర్వర్ధతాం
అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్ం తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్ం తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్రుయాణా సర్వాన్పథో అనృణా ఆక్షీయేమః

ఓం అగ్నావిష్ణో సజోషసేమావర్ధంతు వాం గిరః । ద్యుమ్నైర్వాజేభిరాగతమ్ । వాజశ్చ మే ప్రసవశ్చ మే ప్రయతిశ్చ మే ప్రసితిశ్చ మే ధీతిశ్చ మే క్రతుశ్చ మే స్వరశ్చ మే శ్లోకశ్చ మే శ్రావశ్చ మే శ్రుతిశ్చ మే జ్యోతిశ్చ మే సువశ్చ మే ప్రాణశ్చ మేఽపానశ్చ మే వ్యానశ్చ మేఽసుశ్చ మే చిత్తం చ మ ఆధీతం చ మే వాక్చ మే మనశ్చ మే చక్షుశ్చ మే శ్రోత్రం చ మే దక్షశ్చ మే బలం చ మ ఓజశ్చ మే సహశ్చ మ ఆయుశ్చ మే జరా చ మ ఆత్మా చ మే తనూశ్చ మే శర్మ చ మే వర్మ చ మేఽంగాని చ మేఽస్థాని చ మే పరూగ్ంషి చ మే శరీరాణి చ మే ॥ 1 ॥

జ్యైష్ఠ్యం చ మ ఆధిపత్యం చ మే మన్యుశ్చ మే భామశ్చ మేఽమశ్చ మేఽంభశ్చ మే జేమా చ మే మహిమా చ మే వరిమా చ మే ప్రథిమా చ మే వర్ష్మా చ మే ద్రాఘుయా చ మే వృద్ధం చ మే వృద్ధిశ్చ మే సత్యం చ మే శ్రద్ధా చ మే జగచ్చ మే ధనం చ మే వశశ్చ మే త్విషిశ్చ మే క్రీడా చ మే మోదశ్చ మే జాతం చ మే జనిష్యమాణం చ మే సూక్తం చ మే సుకృతం చ మే విత్తం చ మే వేద్యం చ మే భూతం చ మే భవిష్యచ్చ మే సుగం చ మే సుపథం చ మ ఋద్ధం చ మ ఋద్ధిశ్చ మే క్లుప్తం చ మే క్లుప్తిశ్చ మే మతిశ్చ మే సుమతిశ్చ మే ॥ 2 ॥

శం చ మే మయశ్చ మే ప్రియం చ మేఽనుకామశ్చ మే కామశ్చ మే సౌమనసశ్చ మే భద్రం చ మే శ్రేయశ్చ మే వస్యశ్చ మే యశశ్చ మే భగశ్చ మే ద్రవిణం చ మే యంతా చ మే ధర్తా చ మే క్షేమశ్చ మే ధృతిశ్చ మే విశ్వం చ మే మహశ్చ మే సంవిచ్చ మే జ్ఞాత్రం చ మే సూశ్చ మే ప్రసూశ్చ మే సీరం చ మే లయశ్చ మ ఋతం చ మేఽమృతం చ మేఽయక్ష్మం చ మేఽనామయచ్చ మే జీవాతుశ్చ మే దీర్ఘాయుత్వం చ మేఽనమిత్రం చ మేఽభయం చ మే సుగం చ మే శయనం చ మే సూషా చ మే సుదినం చ మే ॥ 3 ॥

ఊర్క్చ మే సూనృతా చ మే పయశ్చ మే రసశ్చ మే ఘృతం చ మే మధు చ మే సగ్ధిశ్చ మే సపీతిశ్చ మే కృషిశ్చ మే వృష్టిశ్చ మే జైత్రం చ మ ఔద్భిద్యం చ మే రయిశ్చ మే రాయశ్చ మే పుష్టం చ మే పుష్టిశ్చ మే విభు చ మే ప్రభు చ మే బహు చ మే భూయశ్చ మే పూర్ణం చ మే పూర్ణతరం చ మేఽక్షితిశ్చ మే కూయవాశ్చ మేఽన్నం చ మేఽక్షుచ్చ మే వ్రీహయశ్చ మే యవాశ్చ మే మాషాశ్చ మే తిలాశ్చ మే ముద్గాశ్చ మే ఖల్వాశ్చ మే గోధూమాశ్చ మే మసురాశ్చ మే ప్రియంగవశ్చ మేఽణవశ్చ మే శ్యామాకాశ్చ మే నీవారాశ్చ మే ॥ 4 ॥

అశ్మా చ మే మృత్తికా చ మే గిరయశ్చ మే పర్వతాశ్చ మే సికతాశ్చ మే వనస్పతయశ్చ మే హిరణ్యం చ మేఽయశ్చ మే సీసం చ మే త్రపుశ్చ మే శ్యామం చ మే లోహం చ మేఽగ్నిశ్చ మ ఆపశ్చ మే వీరుధశ్చ మ ఓషధయశ్చ మే కృష్టపచ్యం చ మేఽకృష్టపచ్యం చ మే గ్రామ్యాశ్చ మే పశవ ఆరణ్యాశ్చ యజ్ఞేన కల్పంతాం-విత్తం చ మే విత్తిశ్చ మే భూతం చ మే భూతిశ్చ మే వసు చ మే వసతిశ్చ మే కర్మ చ మే శక్తిశ్చ మేఽర్థశ్చ మ ఏమశ్చ మ ఇతిశ్చ మే గతిశ్చ మే ॥ 5 ॥

అగ్నిశ్చ మ ఇంద్రశ్చ మే సోమశ్చ మ ఇంద్రశ్చ మే సవితా చ మ ఇంద్రశ్చ మే సరస్వతీ చ మ ఇంద్రశ్చ మే పూషా చ మ ఇంద్రశ్చ మే బృహస్పతిశ్చ మ ఇంద్రశ్చ మే మిత్రశ్చ మ ఇంద్రశ్చ మే వరుణశ్చ మ ఇంద్రశ్చ మే త్వష్టా చ మ ఇంద్రశ్చ మే ధాతా చ మ ఇంద్రశ్చ మే విష్ణుశ్చ మ ఇంద్రశ్చ మేఽశ్వినౌ చ మ ఇంద్రశ్చ మే మరుతశ్చ మ ఇంద్రశ్చ మే విశ్వే చ మే దేవా ఇంద్రశ్చ మే పృథివీ చ మ ఇంద్రశ్చ మేఽంతరిక్షం చ మ ఇంద్రశ్చ మే ద్యౌశ్చ మ ఇంద్రశ్చ మే దిశశ్చ మ ఇంద్రశ్చ మే మూర్ధా చ మ ఇంద్రశ్చ మే ప్రజాపతిశ్చ మ ఇంద్రశ్చ మే ॥ 6 ॥

అగ్ంశుశ్చ మే రశ్మిశ్చ మేఽదాభ్యశ్చ మేఽధిపతిశ్చ మ ఉపాగ్ంశుశ్చ మేఽంతర్యామశ్చ మ ఐంద్రవాయవశ్చ మే మైత్రావరుణశ్చ మ ఆశ్వినశ్చ మే ప్రతిప్రస్థానశ్చ మే శుక్రశ్చ మే మంథీ చ మ ఆగ్రయణశ్చ మే వైశ్వదేవశ్చ మే ధ్రువశ్చ మే వైశ్వానరశ్చ మ ఋతుగ్రహాశ్చ మేఽతిగ్రాహ్యాశ్చ మ ఐంద్రాగ్నశ్చ మే వైశ్వదేవశ్చ మే మరుత్వతీయాశ్చ మే మాహేంద్రశ్చ మ ఆదిత్యశ్చ మే సావిత్రశ్చ మే సారస్వతశ్చ మే పౌష్ణశ్చ మే పాత్నీవతశ్చ మే హారియోజనశ్చ మే ॥ 7 ॥

ఇధ్మశ్చ మే బర్హిశ్చ మే వేదిశ్చ మే దిష్ణియాశ్చ మే స్రుచశ్చ మే చమసాశ్చ మే గ్రావాణశ్చ మే స్వరవశ్చ మ ఉపరవాశ్చ మేఽధిషవణే చ మే ద్రోణకలశశ్చ మే వాయవ్యాని చ మే పూతభృచ్చ మ ఆధవనీయశ్చ మ ఆగ్నీ"ధ్రం చ మే హవిర్ధానం చ మే గృహాశ్చ మే సదశ్చ మే పురోడాశా"శ్చ మే పచతాశ్చ మేఽవభృథశ్చ మే స్వగాకారశ్చ మే ॥ 8 ॥

అగ్నిశ్చ మే ఘర్మశ్చ మేఽర్కశ్చ మే సూర్యశ్చ మే ప్రాణశ్చ మేఽశ్వమేధశ్చ మే పృథివీ చ మేఽదితిశ్చ మే దితిశ్చ మే ద్యౌశ్చ మే శక్వరీరంగులయో దిశశ్చ మే యజ్ఞేన కల్పంతామృక్చ మే సామ చ మే స్తోమశ్చ మే యజుశ్చ మే దీక్షా చ మే తపశ్చ మ ఋతుశ్చ మే వ్రతం చ మేఽహోరాత్రయో"ర్వృష్ట్యా బృహద్రథంతరే చ మే యజ్ఞేన కల్పేతామ్ ॥ 9 ॥

గర్భా"శ్చ మే వత్సాశ్చ మే త్ర్యవిశ్చ మే త్ర్యవీచ మే దిత్యవాట్ చ మే దిత్యౌహీ చ మే పంచావిశ్చ మే పంచావీ చ మే త్రివత్సశ్చ మే త్రివత్సా చ మే తుర్యవాట్ చ మే తుర్యౌహీ చ మే పష్ఠవాట్ చ మే పష్ఠౌహీ చ మ ఉక్షా చ మే వశా చ మ ఋషభశ్చ మే వేహచ్చ మేఽనడ్వాంచ మే ధేనుశ్చ మ ఆయుర్యజ్ఞేన కల్పతాం ప్రాణో యజ్ఞేన కల్పతామపానో యజ్ఞేన కల్పతాం-వ్యాఁనో యజ్ఞేన కల్పతాం చక్షుర్యజ్ఞేన కల్పతాగ్ శ్రోత్రం-యఁజ్ఞేన కల్పతాం మనో యజ్ఞేన కల్పతాం-వాఁగ్యజ్ఞేన కల్పతామాత్మా యజ్ఞేన కల్పతాం-యఁజ్ఞో యజ్ఞేన కల్పతామ్ ॥ 10 ॥

ఏకా చ మే తిస్రశ్చ మే పంచ చ మే సప్త చ మే నవ చ మ ఏకాదశ చ మే త్రయోదశ చ మే పంచదశ చ మే సప్తదశ చ మే నవదశ చ మ ఏకవిగ్ంశతిశ్చ మే త్రయోవిగ్ంశతిశ్చ మే పంచవిగ్ంశతిశ్చ మే సప్తవిగ్ంశతిశ్చ మే నవవిగ్ంశతిశ్చ మ ఏకత్రిగ్ంశచ్చ మే త్రయస్త్రిగ్ంశచ్చ మే చతస్రశ్చ మేఽష్టౌ చ మే ద్వాదశ చ మే షోడశ చ మే విగ్ంశతిశ్చ మే చతుర్విగ్ంశతిశ్చ మేఽష్టావిగ్ంశతిశ్చ మే ద్వాత్రిగ్ంశచ్చ మే షట్-త్రిగ్ంశచ్చ మే చత్వారిగ్ంశచ్చ మే చతుశ్చత్వారిగ్ంశచ్చ మేఽష్టాచత్వారిగ్ంశచ్చ మే వాజశ్చ ప్రసవశ్చాపిజశ్చ క్రతుశ్చ సువశ్చ మూర్ధా చ వ్యశ్నియశ్చాంత్యాయనశ్చాంత్యశ్చ భౌవనశ్చ భువనశ్చాధిపతిశ్చ ॥ 11 ॥

ఓం ఇడా దేవహూ-ర్మనుర్యజ్ఞనీ-ర్బృహస్పతిరుక్థామదాని శగ్ంసిషద్విశ్వే దేవాః సూ"క్తవాచః పృథివిమాతర్మా మా హిగ్ంసీర్మధు మనిష్యే మధు జనిష్యే మధు వక్ష్యామి మధు వదిష్యామి మధుమతీం దేవేభ్యో వాచముద్యాసగ్ంశుశ్రూషేణ్యాం" మనుష్యే"భ్యస్తం మా దేవా అవంతు శోభాయై పితరోఽనుమదంతు ॥

అనృణా అస్మిన్ అనృణాః పరస్మిగ్గ్ తృతీయే లోకే అనృణా శ్యామ
యే దేవయానా ఉత పిత్‌ృయాణా సర్వాన్పధో అనృణా ఆక్షీయేమః

## 8. వస్త్రము

ఈశ్వరునికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము తీసుకుని "ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన ఉంచవలెను.

**9. ఆభరణము**

ఈశ్వరునికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము తీసుకుని, "ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన ఉంచవలెను.

**10. గంధము**

ఈశ్వరునికి గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, గంధము తీసుకుని, "ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము పైన గంధము పూయవలెను.

**11. విభూది**

"ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగము మీద విభూదిని సమర్పించవలెను.

**12. పుష్పము**

"ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ", పుష్పైః పూజయామి" అని శివలింగమునకు చిత్ శక్తి అష్టోత్తరమును చదువుతూ, వాకుడు పువ్వులతో పూజ చేయవలెను.

### చిత్ శక్తి అష్టోత్తర శత నామావళి

1. ఓం భూరూప సకలాధారాయ నమః
2. ఓం బీజ ఓషధి అన్న రూపాయ నమః
3. ఓం జరాయుజ అండజ ఉద్భుజ శ్వేదజాది రూపాయ నమః
4. ఓం క్షేత్ర రూపాయ నమః
5. ఓం తీర్థ రూపాయ నమః
6. ఓం జలరూప అఖిలాప్యాయ నమః
7. ఓం తేజః పుంజ స్వరూపాయ నమః
8. ఓం జగత్ప్రకాశాయ నమః
9. ఓం అజ్ఞానతమో హృద్భాను రూపాయ నమః
10. ఓం వాయు రూపాయ నమః
11. ఓం అఖిల వ్యాప్తాయ నమః
12. ఓం ఉత్పత్యాది విధాయ నమః
13. ఓం నభో రూపాయ నమః
14. ఓం ఇందు సూర్యాది జ్యోతిర్భూత అవకాశాయనమః
15. ఓం ఘ్రాణ రూపాయ నమః
16. ఓం గంధ రూపాయ నమః
17. ఓం గంధ గ్రహణ కారణాయ నమః
18. ఓం రసనాయ నమః
19. ఓం రసరూపాయ నమః
20. ఓం రసగ్రహణ కారణాయ నమః
21. ఓం చక్షు రూపాయ నమః
22. ఓం రూప రూపాయ నమః
23. ఓం రూప గ్రహణ కారణాయ నమః
24. ఓం త్వగ్రూపాయ నమః
25. ఓం స్పర్శ రూపాయ నమః
26. ఓం స్పర్శ గ్రహణ కారణాయ నమః
27. ఓం శ్రోత్ర రూపాయ నమః
28. ఓం శబ్ద రూపాయ నమః
29. ఓం శబ్ద గ్రహణ కారణాయ నమః
30. ఓం వాగింద్రియ స్వరూపాయ నమః
31. ఓం వాటావృత్తి ప్రదాయ నమః
32. ఓం పాణీంద్రియ స్వరూపాయ నమః

33. ఓం క్రియా వృత్తి ప్రదాయ నమః
34. ఓం పాదేంద్రియ స్వరూపాయ నమః
35. ఓం గతి వృత్తి ప్రదాయ నమః
36. ఓం వాయ్వింద్రియ స్వరూపా నమః
37. ఓం విసర్గాద్యైక కారణాయ నమః
38. ఓం రహస్యేంద్రియ రూపాయ నమః
39. ఓం విషయానందాయ నమః
40. ఓం మనోరూపాయ నమః
41. ఓం సంకల్ప వికల్పాది స్వరూపాయ నమః
42. ఓం సర్వోపలబ్ధ హేతవే నమః
43. ఓం బుద్ధి నిశ్చయ రూపాయ నమః
44. ఓం అహంకార స్వరూపాయ నమః
45. ఓం అహం కర్తవ్య వృత్తిదాయ నమః
46. ఓం చేతనా చిత్త రూపాయ నమః
47. ఓం సర్వ చైతన్య దాయకాయ నమః
48. ఓం గుణ వైషమ్య రూపాఢ్య
మహా తత్వాభిమానాయ నమః
49. ఓం గుణ సామాన్య అవ్యక్త మాయా
మూల ప్రకృతి సంజ్ఞాయ నమః
50. ఓం పంచీకృత మహా భూత
సూక్ష్మ భూత రాపాయ నమః
51. ఓం విద్యా విద్యాత్మికాయనమః
52. ఓం మాయాబంధ మోచన కారణాయ నమః
53. ఓం ఈశ్వరేచ్ఛా రాగ రూపాయ నమః
54. ఓం ప్రకృతి క్షోభ కారకాయ నమః
55. ఓం కాలశక్తి రూపాయ నమః
56. ఓం కాల రూపాయ నమః
57. ఓం నియంత్ర్యాది నియామకాయ నమః
58. ఓం ధూమాది పంచవ్యోమ రూపాయ నమః
59. ఓం యంత్ర మంత్ర కళాత్మకాయ నమః
60. ఓం బ్రహ్మ రూపాయ నమః
61. ఓం విష్ణు రూపాయ నమః
62. ఓం రుద్ర రూపాయ నమః
63. ఓం మహేశ్వరాయ నమః
64. ఓం సదాశివ రూపాయ నమః
65. ఓం సర్వ జీవమయాయ నమః
66. ఓం శివాయ నమః
67. ఓం శ్రీవాణీ లక్ష్మీ ఉమా రూపాయ నమః
68. ఓం సదాఖ్యాయ నమః
69. ఓం చిత్ర కళాత్మకాయ నమః
70. ఓం ప్రాజ్ఞ తైజస విశ్వాఖ్య విరాట్
సూత్రేశ్వరాయ నమః
71. ఓం స్థూల దేహ స్వరూపాయ నమః
72. ఓం సూక్ష్మదేహ స్వరూపాయ నమః
73. ఓం వాచ్య వాచక రూపాయ నమః
74. ఓం జ్ఞానజ్ఞేయ స్వరూపాయ నమః
75. ఓం కార్య కారణ రూపాయ నమః
76. ఓం తత్తత్త్వాది దేవతాయ నమః
77. ఓం దశనాధ స్వరూపాయ నమః
78. ఓం నాడీరూపాఢ్య కుండలాయ నమః
79. ఓం అకారాది క్షకారాంత వైఖరీ
వాక్స్వరూపాయ నమః
80. ఓం వేద వేదాంగ స్వరూపాయ నమః
81. ఓం సూత్ర శాస్త్రాది రూపాయ నమః
82. ఓం పురాణ రూపాయ నమః
83. ఓం సద్ధర్మ శాస్త్ర రూపాయ నమః
84. ఓం పరాత్పరాయ నమః
85. ఓం ఆయుర్వేద స్వరూపాయ నమః
86. ఓం ధనుర్వేద స్వరూపాయ నమః
87. ఓం గాంధర్వ విద్యా స్వరూపాయ నమః
88. ఓం అర్థ శాస్త్రార్థ రూపాయ నమః
89. ఓం చతుష్షష్టి కళా రూపాయ నమః
90. ఓం నిగమాగమ స్వరూపాయ నమః
91. ఓం కావ్య ఇతిహాస రూపాయ నమః
92. ఓం గానవిద్యా స్వరూపాయ నమః
93. ఓం పదవాక్య స్వరూపాయ నమః

94. ఓం సర్వభాషా స్వరూపాయ నమః
95. ఓం పదవాక్య స్ఫుట రూపాయ నమః
96. ఓం జ్ఞానజ్ఞేయ క్రియాత్మకాయ నమః
97. ఓం సర్వ తంత్రమయాయ నమః
98. ఓం సర్వ యంత్రమయాయ నమః
99. ఓం వేదమాత్రే నమః
100. ఓం లలితాయై నమః
101. ఓం మహా వ్యాహృతి రూపాయ నమః
102. ఓం అవ్యాకృత పద అనాద్యచింత్య శక్త్యాయ నమః
103. ఓం తమోమయాయ నమః
104. ఓం పరస్మై జ్యోతిషాయ నమః
105. ఓం పరబ్రహ్మ సాక్షాత్కార స్వరూపాయ నమః
106. ఓం పకబ్రహ్మ మయాయ నమః
107. ఓం సత్యా సత్యజ్ఞాన సుధాత్మికాయ నమః
108. ఓం ఉమా పార్థివేశ్వరాయ నమః

**13. ధూపము**

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ", ధూపమాఘ్రాపయామి"

అని చెబుతూ, శివలింగమునకు ధూపం చూపించవలెను.

**14. దీపము**

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" అని చెబుతూ, శివలింగమునకు దీపమును చూపించవలెను.

15. నైవేద్యము

"ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ" నైవేద్యం సమర్పయామి"

అని చెప్పి,

ఒక గిన్నెలో స్వచ్ఛమైన ఆవునెయ్యి నైవేద్యముగా ఉంచి, ఆ గిన్నె చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం

తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను

అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి

తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు ఈశ్వరునికి నైవేద్యమును సమర్పించవలెను.

ఓం ప్రాణాయ స్వాహా

ఓం అపానాయ స్వాహా

ఓం వ్యానాయ స్వాహా

ఓం ఉదానాయ స్వాహా

ఓం సమానాయ స్వాహా

ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, ఈశ్వరునికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని ఈశ్వరునికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

* తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి అని చెప్పవలెను.

* ఈశ్వరుని చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని ఈశ్వరునికి చూపించి, పళ్లెములో విడువవలెను.

* ఈశ్వరుని కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని ఈశ్వరునికి చూపించి, పళ్లెములో విడువవలెను.

* ఈశ్వరునికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని ఈశ్వరునికి చూపించి, పళ్లెములో విడువవలెను.

**16. మంత్ర పుష్పము**

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

“ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ, మంత్రపుష్పం సమర్పయామి” అని చెప్పి, దిగువ మంత్రాన్ని చదవవలెను.

ఓం రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే
నమో వయం వైశ్రవణాయ కుర్మహే
స మే కామాన్ కామ కామాయ మహ్యం
కామేశ్వరో వైశ్రవణో దధాతు
కుబేరాయ వైశ్రవణాయ మహా రాజాయ నమః
ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి
తన్నో రుద్రః ప్రచోదయాత్

అని చెప్పి తరువాత ఆ పుష్పములు శివలింగము పైన ఉంచవలెను.

**17. నీరాజనము**

“ఓం నమశ్శంభవేచ మయోభవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ శివాయచ శివతరాయచ”, నీరాజనం దర్శయామి” అని చెప్పి,

హారతి కర్పూరం వెలిగించి శివలింగానికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

“నమస్తే అస్తు భగవన్-విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాగ్నికాలాయ కాలాగ్నిరుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ [శంకరాయ] శ్రీమన్-మహాదేవాయ నమః”

* ఇక్కడ హారతి పాట పాడవచ్చును.

* తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.

* హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "రక్షాం ధారయామి" అని చెప్పవలెను.

* చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా,
యత్ పూజితం మయా దేవా పరిపూర్ణం తదస్తుతే.
అనయా మయా కృత ఋణ పాశుపత అభిషేక పూజా సర్వం
శ్రీ పరమేశ్వర కటాక్ష ద్వారా, అస్మిన్ ఋణ బాధా సిద్ధ్యర్థం పరమేశ్వరార్పణమస్తు."

* ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే

ఓం శాంతిః శాంతిః శాంతిః


చెఱకు రసంతో శివలింగానికి
అభిషేకం చేయాలి


చిత్ శక్తి అష్టోత్తరము చదువుతూ
వాకుడు పూలతో పూజ చేయాలి



చివరగా స్వచ్ఛమైన ఆవునెయ్యిని
నైవేద్యంగా సమర్పించాలి





